# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 02 జనవరి 2025


## నూతన సంవత్సరంలో క్రిక్కిరిసిన ఆలయాలు



**రాజంపేట అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త**

నూతన సంవత్సరంలో విందులు, వినోదలే కాకుండా సాంప్రదాయంగా ఆలయాలకు కూడా భక్తులు పోటెత్తారు. ఆలయాలలో భక్తులను చూస్తే జనవరి 1 ఒక పండుగకు వచ్చినట్లు,ప్రత్యేకత సంతరించుకుని కనిపించింది. పట్టణంలోని కొలిమి వీధి రామాలయంలో ధనుర్మాస పూజలతో పాటు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస గ్రామోత్సవం నిర్వహించారు. సీతారామ లక్ష్మణ మూలవర్లకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అలాగే పట్టణంలోని సాయి నగర్, రాంనగర్, కూచివారిపల్లె, గుండ్లూరు సాయిబాబా ఆలయాల్లోనూ, శివాలయాలు, సీతారామ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.

## మంత్రి క్యాంపు కార్యాలయంలో వేడుకలు

**రాయచోటి, జనవరి 1ప్రభాతవార్త**

నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సతీమణి హరితమ్మ, నిచ్చల్ నాగిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2025 నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాగా పనిచేసి రాయచోటి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.





మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు



మంత్రి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

**రాయచోటి, జనవరి 1 ప్రభాతవార్త**



నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసా ద్ రెడ్డికి బుధవారం మంత్రి క్యాప కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు పూల బొకేలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు యం త్రాంగం మరింత బాగా పనిచేయాలన్నారు.

## పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూసివేత

- వెనుదిరిగిన రోగులు

**సిద్దవటం, జనవరి 1, ప్రభాతవార్త:**




సిద్దవటం మండలంలోని పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుధవారం మధ్యాహ్నం లోపే మూసివేయడంతో సీజన్ వ్యాధులతో వచ్చిన రోగులకు మందు బిల్లలు ఇచ్చే దిక్కు లేరని ఆ ప్రాంత వాసులు తెలియజేశారు. నూతన సంవత్సరం తొలి రోజునే వైద్య సిబ్బంది విధి నిర్వహణలో జాప్యం వహిస్తూ విధులకు డుమ్మా కొట్టారు. విధి నిర్వహణలో భాగంగా వైద్య సిబ్బందది ఇద్దరు మాత్రమే వచ్చి వెళ్లి పోయారని కీళ్ల నొప్పులు మోకాళ్ల నొప్పులతో అవస్థలు పడుతున్నామని వైద్యులు ఎవరూ రాలేదని సిబ్బంది ఎప్పుడు విధులకు వస్తారో ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి. గ్రామంలో జలుబు, దగ్గు, జ్వరాలు ఉన్నాయని ప్రైవేటు వైద్యశాలకు వెళ్తే వేల రూపాయలు ఖర్చు అవుతుందని ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బంది సమయపాలన దిశగా ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మూతపడ్డ వైద్యశాలపై జిల్లా వైద్యాధికారి నాగరాజును వివరణ కోరగా కలెక్టర్ మీటింగ్‌లో ఉన్నాను విచారించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కమణీయం.. శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి కల్యాణోత్సవం..!!

**వేంపల్లి, జనవరి 1, ప్రభాతవార్త :**

జనమేజయుడి కాలంలో వేంపల్లెలోని పాపాఘ్ని నది ఒడ్డున ఎద్దులకొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి కల్యాణోత్సవం మేలతాళాల మధ్య బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించామని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి భక్త బృందం తెలిపింది. ఈ సందర్భంగా వేంపల్లె మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య సహకారంతో ఆయన కుటుంబ సభ్యులు శరత్ బాబు, లక్ష్మీల చేతులమీదుగా స్వామి కల్యాణోత్సవం నిర్వహించామని తెలిపారు. అనంతరం వేంపల్లె గ్రామ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ సహకారంతో 5000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా తిలకించారు. ఆలయంలో లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామికి ఉదయాన్నే పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కల్యాణోత్సవం నిర్వహించారు. వేంపల్లె గ్రామంలో పాపాగ్ని నదికి ఒక వైపు విష్ణువు అనగా ఎద్దులకొండ్రాయుడు స్వామి, ఇంకో వైపు పరమేశ్వరుడు అనగా దుర్గా గవి మల్లేశ్వరస్వామి వెలసినందున వేంపల్లెను జనమేజయుడి కాలంలో భాస్కర క్షేత్రం అని పిలిచేవారని తెలిపారు. ఎంతో మహిమ గల ఆలయాలు వేంపల్లెలో వెలసి ఉండడం ఎంతో అదృష్టమని భక్తులు తెలిపారు.



## రెవెన్యూ సదస్సులను
# సద్వినియోగం చేసుకోండి

గురువారం 31 గ్రామాలలో జరుగనున్న రెవెన్యూ సదస్సులు

డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప, జనవరి 01: ప్రభాతవార్త :**

భూ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం జిల్లాలో 31 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ లోని అట్లూరు మండలం కుంభగిరి, బి. కోడూరు మండలం తిప్పరాజుపల్లి, బి.మఠం మండలం టి.సొదరివారిపల్లె, కలసపాడు మండలం దులమవారిపల్లి, శీతిరేవి మండలం వంకమర్రి, పోరుమామిల్ల మండలంలో దమ్మనపల్లి, మార్కాపురం, పులివెందుల రెవిన్యూ డివిజన్ లోని చక్రాయపేట మండలం కె.రాజుపల్లి, తొండూరు మండలం సైదాపురం, లింగాల మండలం రామనూతలపల్లె, సింహాద్రిపుర్నర మండలం జంగమరెడ్డిపల్లె, పులివెందుల మండలం రాచమర్రిపల్లి(1120005), జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ లోని రాజుపాలెం మండలం గడెగూడూరు, ప్రొద్దుటూరు మండలం మోడమీదిపల్లె, మైలవరం మండలం జి.ఉప్పలపాడు - 1102011, గొల్లపల్లె 1102012, పెద్దముడియం మండలం బోడితిపనిపాడు, బి.వెంకటాపురం, కొండాపురం మండలం కె.బ్రాహ్మణ పల్లి, కె.సుగుమంచిపల్లె, ఎర్రగుంట్ల మండలం ఎర్రగుంట్ల, జమ్మలమడుగు మంవిడలం ఎస్.ఉప్పలపాడు (1116001), ముద్దనూరు మండలం కె.తిమ్మాపురం, దువ్వూరు మండలం టి.సల్లబస్యపల్లె, చాపాడు మండలం పెద్దగురువలూరు 1114014, కడప రెవెన్యూ డివిజన్ లోని పెండ్లి మర్రి మండలం కొన్నయపల్లె, వల్లూరు మండలం అంకాయ పల్లి, ఖాజీపేట మండలం బుడ్డాయ పల్లి, సి.కె దిన్నె మండలం పాపసాహెబ్ పేట, కమలాపురం మండలం పందిల్లపల్లి, చెన్నూరు మండలం ముండ్లపల్లి వెరసి మొత్తము 31 గ్రామాలలో గురువారం రెవెన్యూ సదస్సులు జరుగనున్నాయని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

## కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపిన ఇన్‌ఛార్జి తహసీల్దార్



**సిద్దవటం, జనవరి 1, ప్రభాతవార్త:**

కడప కలెక్టర్ శ్రీదర్, ఎడప ఏవో విజయ్‌కుమార్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలను మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలత తెలిపారు. కలెక్టర్ శ్రీధర్‌కు కార్యదర్శి హోదా వచ్చిన సందర్భంగా ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను తమ సిబ్బందితో కలిసి త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రజిని, వీఆర్ఏలు వెంకటపతి, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం

**వేంపల్లి, జనవరి 1, ప్రభాతవార్త :**



వేంపల్లిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం వాటిల్లింది. కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు సుష్మ వేంపల్లి పట్టణంలో వ్యాపార బోటెక్ నిర్వహిస్తున్నారు. ఇందులోని మిషనరీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగింది. విద్యుత్ అధికారులు వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే మిషనరీ, తదితర సామాగ్రి కాలి పోయింది. ఈ విద్యుత్ ప్రమాణం గురించి తెలియగానే హుటాహుటిన తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి అజ్జగుట్టు రవితేజ రెడ్డి, టిడిపి వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ మునిరెడ్డి మాజి ఫైనాన్స్ డైరెక్టర్ షబ్బీర్, తులసి రెడ్డి, తదితరులు పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు.

## ఏపీఎస్‌ఆర్టీసీ కార్గో సేవలు పునః ప్రారంభం

**పులివెందుల రూరల్, జనవరి 1, ప్రభాతవార్త :**



సింహాద్రిపురంలో ని బుడ్డయపాలెం సమీపంలో ఉన్న ఆర్టీసీ బస్టాప్ లో ఏపీఎస్ఆర్టీసీ కార్గో సర్వీస్, హనుమాన్ ప్రింటర్స్ షాపును బిజెపి కడప జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సింహాద్రిపురంలో ఏపీఎస్ఆర్టీసీ కార్గో సర్వీస్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే టికెట్ బుకింగ్ సదుపాయం కూడా ఇక్కడ ఉన్నాయి అని అయన అన్నారు. అలాగే ధర్మవరం బస్సు సర్వీస్ ను సింహాద్రిపురం నుండి పున ప్రారంభించాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ద్వారకానాథ్ రెడ్డి, బిజెపి నాయకులు మీసేవ లక్ష్మి రెడ్డి, బాలకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, బాబు రెడ్డి, నవీన్, ప్రకాష్ రెడ్డి, అప్ప స్వామి, రామాంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చౌక దుకాణాలకు ధరఖాస్తులు

**దువ్వూరు, జనవరి 01, ప్రభాతవార్త:**

మండలంలోని పలు చౌక దుకాణాలకు ధరఖాస్తులు చేసుకోవాలని మండల తహసీల్దార్ ఇక్బాల్ బాష తెలిపారు. మండలంలో 37చౌక దుకాణాలు ఉండగా ప్రస్తుతం 18చౌక దుకాణాలకు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రకటన విడుదల చేశారు. మండలంలోని బయన పల్లె, నేలటూరు, చింతకుంట, కానగూడూరు-1, 2, చిన్న సింగనపల్లె, కృష్ణంపల్లె, గుడిపాడు, పెద్దజొన్నవరం, జిల్లెల్ల, నారాయణ పల్లె, దువ్వూరులోని 3 చౌక దుకాణాలు, సీ.బయనపల్లె, అంబేద్కర్ నగర్ అలాగే కొత్తగా ఏర్పాటుచేసుకున్న చింతకుంట, గొల్లపల్లె చౌక దుకాణాలకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ధరఖాస్తులు ఈనెల 8వ తేది లోగా జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయంలో అందజేయాలని, 17వ తేదిన రాత పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఏవైనా వివరాలు కావలసిఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## మిట్స్‌లో నూతన సంవత్సర వేడుకలు



**కురబలకోట, జనవరి 1 ప్రభాతవార్త :**

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ద్వారకనాథ్, అధ్యక్షులు ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమి, అధ్యాపకులు కేక్‌ను కట్‌చేసి ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2024లో కళాశాల సాధించిన విజయాలను నెమరువేసుకున్నారు. 2025లో కూడా అందరికి మంచి జరగాలని కళాశాల ఉన్నత స్థాయికి ఎదగడానికి మనం అందరం కృషి చేయాలని ఆయన అన్నారు. వేడుకల్లో అడ్వైయిజర్ ఆర్అండ్‌డి తులసీరామ్‌నాయుడు, వైస్ ప్రిన్సిపాల్, విభాగాదిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు న్యూఇయర్ శుభాకాంక్షలు

**రామసముద్రం, జనవరి 1 ప్రభాతవార్త:**

నూతన సంవత్సర సందర్భంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాన్‌బాషాకు రామసముద్రం మండల టిడిపి నాయకులు పుష్పగుచ్చాలతో న్యూఇయిర్ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పలువురు కలసి పుష్పగుచ్ఛం అందజేసి స్వీట్లుఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు రూపేష్‌రెడ్డి అనుచరులతో కలసి మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందజేసి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లె శివారెడ్డి, పెద్దిరెడ్డి, రెడ్డప్పరెడ్డి, అమరప్ప, చిన్న, రామిరెడ్డి, లోకేష్‌రెడ్డి, మోహన్, మాలమహానాడు అధ్యక్షులు క్రిష్ణప్ప, మహేశ్వర్‌రెడ్డి తదితరులు కలరు.



## ఆర్యవైశ్య సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

**బద్వేలు అర్బన్, జనవరి1, ప్రభాతవార్త :**



బద్వేలు ప్రాంతంలో ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిం చేవిధంగా కృషిచేస్తామని సీనియర్ న్యాయవాది ప్రసాద్, మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ కనమర్లపూటి ప్రసాద్‌లు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పీవీఎన్ ప్రసాద్, కనమర్లపూటి ప్రసాద్‌లు వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, అలాగే పేద ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేయడంతో పాటు వారి అభివృద్ధికి తమవంతు పాటు పడతామన్నారు.

## మాజీ మంత్రికి వైసిపి నాయకులు శుభాకాంక్షలు

**రామసముద్రం, జనవరి 1 ప్రభాతవార్త :**



మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌లు కలసి బుధవారం నూతన శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా మాజీ మంత్రిని కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువకప్పి స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు జయరామిరెడ్డి, భాస్కర్‌గౌడ్, రమణారెడ్డి, మినికి సుబ్బారెడ్డి, బాలప్ప, దర్శన్‌గౌడు, అంజిరెడ్డి బుడ్డారెడ్డి, జెసిబి రమణ, అరికల రామాంజులు, గొల్లపల్లె నాగరాజు, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బివిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి కోట్లు వితరణ



బద్వేల్ అర్బన్, జనవరి 1, ప్రభాత వార్త

బోయిన వారి సేవా వృక్షం సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం బద్వేల్ పట్టణంలోని ఆనంద నిలయంలోని వృద్ధులకు, వికలాంగులకు చీరలు, చలికోట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పంచి పెట్టడం జరిగింది. అదేవిధంగా అమగంపల్లి హాస్పిటల్లోని పేషెంట్లకు చీరలు, పండ్లు పురుషులకు పంచలు, చొక్కాలు బాలమ్మ సత్రం ఆశ్రమం లో ఉన్న అనాథ పిల్లలకి బట్టలు పండ్లు దుప్పట్లు స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ బోయిన రవి చంద్ర మాట్లాడుతూ మా సంస్థ మెయిన్ బ్రాంచ్ పోరుమామిళ్ల పట్టణం నందు స్థాపించడం జరిగింది. నిరుపేదలైనటువంటి ప్రతి ఒక్కరికి కులము, మతము సంబంధం లేకుండా మహిళకు మరియు యువతకు చేయూతనివ్వడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, నేడు పట్టణంలో ఉన్నటువంటి నిరాశ్రయులైన వృద్ధుల కోసం దుప్పట్లు చలి కోట్లు చీరలు వారికి అవసరం అయినటువంటి చలి దుస్తులను సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా, పంచి పెట్టడం మాకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఉచిత అంబులెన్స్ మరియు ఉచిత బాడీ ఫ్రీజర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో కడప జిల్లా పరిధిలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని, నిరుపేద రైతులకు, మహిళలకు నిరుద్యోగ యువతకు చేతునివ్వడం కోసం రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని వారు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు సగిలి సరోజమ్మ, ట్రెజరర్ బోయిన వేలాంగని మరియు సంస్థ సభ్యులు కిన్నెర, ఏసోబు నిరాశ్రయుల వసతి గృహం నిర్వాహకులు పిడతల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ కొంకుల రాంబాబు, ముఖ్యఅతిథిగా పాల్గొని వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు.

## నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

బద్వేలు అర్బన్ జనవరి1, ప్రభాతవార్త :




నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కల్లూరి రమణారెడ్డిని, మాజీ కుడా చైర్మన్‌గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డితో పాటు పలువురు నాయకులను 2025 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సాయిరాం దొడ్లడైరీ పార్లర్ పాపిశెట్టి వీరాంజనేయులు (అంజి), క్లాస్1 కాంట్రాక్టర్ తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్యఅనిల్‌కుమార్‌రాజు, జడ్పీటీసీ పోలిరెడ్డి, పంగా చెన్నాక్రిష్ణారెడ్డిలతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉంటూ తమ వ్యవసాయ, విద్య, వ్యాపార, తదితర రంగాలలో ఉన్నతస్థానాలలో రాణించాలని ఆకాంక్షించారు.

## నెలలోపే వితంతు పించను అందిస్తోన్న ఘనత తెదేపాదే

వేంపల్లి, జనవరి 1, ప్రభాతవార్త :



భర్త మరణించిన నెల లోపే భార్యకు వితంతు పించను అందిస్తోన్న ఘన తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానిదే అని, వేంపల్లి మండల మైనార్టీ కన్వీనర్, షేక్ వల్లి, (తెలంగాణవల్లి) అన్నారు. తెలుగుదేశం గవర్నమెంట్ వస్తే బాగుంటుంది ప్రజలంటుంటారని, పేద మహిళలకు అండగా ఉంటారని ఉద్దేశంతో ఆ దేవదేవుని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ వచ్చేది కాదని, ఈ కూటమి ప్రభుత్వంలో, మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, భర్తకు పింఛన్ వస్తే, మరుసటి నెలలో, భార్యకు వితంతు పించిను ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారన్నారు., వెంటనే సచివాలయం సిబ్బంది, వార్డుల ఇన్చార్జి వరకు, ఈ సమాచారం అందజేశారని తెలిపారు. వేంపల్లి మండలం 11వ వార్డులో నివసించే షేక్ మహబూబ్ బాషా అనే వ్యక్తి సహజంగా మరణించారని, ఆ తర్వాత అతని భార్య, షేక్ ఖాసింబి కు భర్త చనిపోయిన నెలకే పింఛన్ ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుకు, నియోజకవర్గ తెదేపా ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి, అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డికి, సచివాలయం ఆఫీసర్లకు, పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, గంగాధర్ రెడ్డి, అల్లాబకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి సుభాకాంక్షల వెల్లువ

పులివెందుల రూరల్, జనవరి 1, ప్రభాతవార్త :



పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చాలు అందించారు. పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, తహసిల్దార్లు నజీర్ అహ్మద్, ఈశ్వరయ్య, నాగేశ్వరరావు, వేంపల్లి సీఐ సురేష్ రెడ్డి, ఎస్ఐ లు నాయక్, రంగనాథ్, నారాయణ, హౌసింగ్ పీడీ రాజేంద్రప్రసాద్, పులివెందుల ఇరిగేషన్ ఈఈ రాజశేఖర్, డీఈఈ చంద్రశేఖర్, పులివెందుల ఎస్సీ హాస్టల్స్ ఏఎస్డబ్ల్యూ రామాంజనేయులు, హెచ్ డబ్ల్యూ వో బి. లక్ష్మీ శైలజ, పులివెందుల సివిల్ సప్లైస్ ఆర్ఐ సుధీర్, ఉపాధ్యాయులు, అంగడి నాగేంద్ర, సాంబశివారెడ్డి,. నాగిరెడ్డి, బి. నాయుడు, టీఎంటీయూసి నాయకులు, గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ ఎం.రమేష్, కడప డీఎంహెచ్వో అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ ఏ ఎల్ సి చర్చి కమిటీ వీరే

రైల్వే కోడూరు జనవరి 1 ప్రభాత వార్త:



రైల్వే కోడూరు పట్టణంలోని ఎస్ ఎ ఏల్సి చర్చి కమిటీని నూతన సంవత్సరంలో ఎన్నుకోబడ్డారు. ఇందులో పాస్టర్ ఇమ్మానియేల్ బాబు అధ్యక్షతన కమిటీ ని మూడు సంవత్సరాల పాటు పాలకమండలి ఉంటుందని అధ్యక్షులు పాలెం భాను తెలిపారు. ఇందులో ఉపనాయకుడిగా చౌడవరం భాస్కర్, సెక్రటరీ ప్రకాష్, ట్రెజరర్ ప్రభాకర్ తో పాటు కమిటీ సభ్యులుగా తిప్పన సాల్మన్, మిల్టన్, సుధాకర్ లు ఎన్ను కొన్నారు. ఈ సందర్భంగా పాలెం భాను మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని, పాలెం భాను పేర్కొన్నారు.

## నూతన సంవత్సరంలో విశ్వనాథనాయుడుకి అభినందన వెల్లువ

రైల్వేకోడూరు జనవరి 1 ప్రభాత వార్త...



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రైల్వేకోడూరు టిడిపి నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడుకు అభిమానులు అభిమానులు వెల్లువ వెల్లువెత్తాయి. కొంతకాలంగా విశ్వనాథ నాయుడు తిరుపతిలో ఉన్న సందర్భంలో ఎట్టకేలకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అభిమానులు పిలుపును గుర్తించి బుధవారం రైల్వే కోడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో అభిమానులను కలుసుకుని వారి కేకును కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలకు మేలు జరగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలిశెట్టి హరి, పఠాన్ బ్రదర్స్ మోలాతో పాటు నియోజకవర్గానికి చెందిన టిడిపి శ్రేణులు పాల్గొన్నాయి.

## కొత్త ఏడాదిలో అందరికీ మేలు జరగాలి: కేకే చౌదరి.

రైల్వే కోడూరు జనవరి 1 ప్రభాత వార్త:



కొత్త ఏడాదిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమల శాఖ చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి అన్నారు. బుధవారం కోడూరు పట్టణంలోని ఆయన కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వారి కేకును కట్ చేసి టిడిపి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుభిక్ష పాలన ప్రారంభమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి సీనియర్ నాయకులు మలిశెట్టి మురళీధర్ గౌడ్, మహేష్ నాయుడు ,హేమరాజ్, చంద్ర, హేమంత్, శరత్ తోపాటు టిడిపి యువత పాల్గొన్నారు.

## పర్యావరణానికి మేలు చేస్తూనే..






'లారెట్ ఇంటర్నేషనల్ యూని వర్సిటీ నెట్‌వర్క్' నిర్వహించే ఫ్యాషన్ పోటీలో పాల్గొనే అవకాశం వచ్చింది. దీనిలో ప్రపంచవ్యాప్తంగా ఫ్యాషన్ విద్యార్థులు పాల్గొంటారు. గెలిచినవారికి పెద్ద మొత్తంలో స్పాన్సర్‌షిప్‌తోపాటు వ్యాపారం నిర్వహించుకోవడానికి అవసరమైన మెంటార్‌షిప్ కూడా దొరుకుతుంది.

తక్కువ ధరకే వస్తున్నాయని కొనడం.. ఆపై బోర్ కట్టేసింది, ఇదిప్పుడు ఫ్యాషన్ కాదు అని పక్కన పెట్టేయడం. చాలామంది చినగకపోయినా దుస్తులు పక్కన పడేయడానికి ప్రధాన కారనాలు ఇవేనట! ఇలాగైతే భూమిపై బోలెడు వృథా పేరుకుంటుందిగా? ఇక డిజైనర్లు, వస్త్ర పరిశ్రమల నుంచి వచ్చే వృథి సంగతి సరే సరి! దీన్ని అరికట్టాలనుకుంది **అషితా సింఘాల్.** పర్యా వరణానికి మేలు చేస్తూనే రూ.కోట్లనూ సంపాదిస్తోంది.

ఉమ్మడి కుటుంబం. దీంతో అషితాకి ప్రతి వస్తువునీ జాగ్రత్తగా వాడుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటైంది. ఇంట్లో చిన్నది. మురిపెంగా అన్నీ నేర్పేవారు. అలా గార్డెనింగ్ మెలకువలు నేర్చుకున్న తనకు పర్యావరణంపైనా ప్రేమ ఏర్పడింది. ఈమెది ఢిల్లీ. బీకాం ఆనర్స్ పూర్తయ్యాక పెరల్ యూనిర్సిటీ నుంచి ఫ్యాషన్ డిజైనింగ్‌లో పిజిలో చేరింది. అప్పుడే నేర్చుకునే క్రమంలో ఎంత వస్త్రం వృథా పేరిటచెత్తబుట్ట పాలవుతోందో అర్థమైంది. ఇక ఫాస్ట్ ఫ్యాషన్‌ఎంత చెత్తకు కారణమవుతోందో చూడా గ్రహించింది. దీనికి ఏదైనా పరిష్కారం కనుక్కోవాలి అనుకుంది. అషిత. సరిగా అప్పుడే ఆమెకు అమెరికాలోని

**ఆ తికమకలో ...**

సమస్యల్లా.. ఏం చేయాలనే!

ఓ వైపు పెరుగుతున్న వృథా ఆమె బుర్రను తొలిచేస్తోంది. మరోవైపు వచ్చిన అవకాశాన్ని అందుకుని నిరూపించుకోవాల్సిన పరిస్థితి. ఆ తికమకలో ఉండగా.. పడేసే ఆ వస్త్రాల ముక్కలతోనే ఏదైనా చేస్తే అన్న ఆలోచన వచ్చింది. ఆలోచన రావడం తడవు డిజైనర్లు, నేతకారులు, వస్త్ర తయారీ సంస్థలను కలిసింది. ఏదో హాబీ కోసం చేస్తున్నావు. కొద్దిరోజుల్లో నువ్వే ఆలోచన మానుకుంటావనేవారు. కానీ తను పట్టు వదల్లేదు. నోయిడాలో చిన్న గది అద్దెకు తీసుకొని అయిదు గురు సహాయకులు, ఇద్దరు నేతకారులను నియమించుకుంది. వస్త్ర వృథాని తీసుకొచ్చి నేతకారులతో నేయించడం, ప్యాచ్‌ల్లా కుట్టించడం లాంటివి చేసిది. వాటితో దుస్తులు డిజైన్ చేసి, అంతర్జాతీయ పోటీలో రెండో స్థానంలో నిలవడమే కాదు, రూ.20 లక్షలు నగదు బహుమతినీ అందుకుంది. ఆ మొత్తంతో 2018లో 'ఫైవాండ్ స్టూడియో' ప్రారంభించింది.

సేకరించిన వస్త్రాన్ని రంగు, మెటీరియల్ ఆధారంగా వేరు చేస్తాం. వాటిని నేతకారులతో తిరిగి నేయిస్తాం. దాంతో వస్త్రాలు, బ్యాగులు, జాకెట్లు వగైరా రూపొందించి అమ్ముతున్నాం. విదేశీ ఫ్యాషన్ షోల్లోనూ పాల్గొన్నా. ఫ్యాషన్, ఇంటీరియల్ డిజైనర్లకు వస్త్రాలనూ అమ్ముతున్నాం. ఇప్పుడు నా దగ్గర 35 మంది పనిచేస్తున్నారు. గత ఏడాది టర్నోవర్ రూ.కోటికిపైనే! దానికంటే పర్యావరణానికి మేలు చేస్తున్నా అన్నది ఎక్కువ ఆనందాన్ని స్తోంది. 30వేల కేజిల వృథాని వస్త్రంగా మార్చాం. కొన్ని వేల లీటర్ల నీటిని ఆదా చేయగలిగా'మంటోన్న అషిత 2021లో ఫోర్బ్స్ 30 అండర్ 30, ఈ ఏడాది ఫోర్బ్స్ ఆసియా 30 అండర్ 30 జాబితాల్లో చోటునీ సంపాదించింది.

## వృత్తి నైపుణ్యాలు నేర్పుతూ..

అన్నం పెడితే ఆ రోజుకు వాళ్ల పొట్ట నిండుతుంది. అదే వాళ్లకు వృత్తి నైపుణ్యాలు నేర్పిస్తే.. జీవితాంతం ఆ ఆసరాతో బతుకుతారు అంటారు ఓర్నా సంస్థ వ్యవస్థాపకురాలు **జుంకీ అయ్యంగార్.** మహారాష్ట్రలోని నిరక్షరాస్యులైన గ్రామీణ మహిళలకు జూట్, కాంతా ఎంబ్రాయిడరీతో గృహోపకరణాలూ, యాక్సెసరీల తయారీలో శిక్షణ ఇచ్చి, అనేకమంది మహిళలను ఉపాధి బాట పట్టిస్తోందీమె.

ఓర్నీ.. నా భావోద్వేగంలోంచి వచ్చిన ఆలోచన. రోజూ మా ఇంటి ముందు నుంచి సుందర్‌బాయి అనే మహిళ కట్టెల మోపు తలపై పెట్టుకుని వెళ్తుండేది. వెళ్తూ వెళ్తూ చిరువ్వుతో పలకరించేది. నేను



మధ్య తరగతి కుటుంబంలో పుట్టినా అదృష్టం కొద్దీ బాగా చదువుకునే అవకాశం వచ్చింది. ఆమెకు ఆ అవకాశం రాక అలా ఉండిపోయింది. అందుకే అలాంటి వారికి ఏదైనా చేయాలనుకున్నా.

57 ఏళ్ల వయసులో 2018లో 'ఓర్నా' ఎంటర్‌ప్రైజ్‌ను ప్రారంభించా. ఇది నా జీవితానికి సరికొత్త అర్థాన్ని ఇస్తుందని భావించా' అంటారు 63 ఏళ్ల జుంకీ. రాజీలేకుండా... కొత్తగా నేర్చుకున్న వాళ్లయినా సరే.. నాణ్యత, డిజూనుల్లో రాజీ పడకుండా, గంటల కొద్దీ సమయం వెచ్చించి ఓపిగ్గా నేర్పిస్తున్నారు మరి.. పర్యావరణానికీ హానికలగకూడదు కదా! అందుకే స్క్రాప్ తోనూ ఉత్పత్తులు తయారుచేస్తున్నారు.



ప్యాకేజింగ్ కోసం కూడా అప్‌సైకిల్ చేసిన చీరలనే ఉంచితే మంచి ఆదరణ లభించింది. సోషల్ ఇంపాక్ట్ వర్క్, మార్కెట్ ఇంక్యుబేటర్‌గానూ ఎంపికైంది. అందులోని రెండు ఉత్పత్తులు 'ది బెస్ట్ న్యూ ప్రొడక్ట్'గానూ ఎంపికయ్యాయి. అంతేకాదు, గ్రామీణ వ్యాపారుల సాధికారత కోసం పుణెలో జరిగే భీమతడీ యాత్రకూ 'ఓర్నా' డిజైన్లు ఎంపికయ్యాయి. గతేడాది ఈ ఉత్పత్తులను హైదరాబాద్, ఢిల్లీలో ఎగ్జిబిషన్లలోనూ ప్రదర్శనకు ఉంచారు. బొటిక్‌లకూ, విదేశాకు ఎగుమతి చేస్తూ, ఏటా రూ.10-12 లక్షల టర్నోవర్ సాధిస్తున్నారు. ఎంబ్రాయిడరీ మాత్రమే కాకుండా, ఆర్డర్లను మేనేజ్‌చేయడం, ఫొటోగ్రఫీ, అకౌంట్లు చూసుకోవడం, కస్టమర్లతో మాట్లాడడం, వంటి నైపుణ్యాలను మహిళలకు నేర్పిస్తూ ఆర్థిక స్వేచ్ఛ ఉండేలా చూస్తున్నారు జుంకీ.

## యువనేతను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్

బద్వేలు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త, యువనేత రితీష్ కుమార్ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో కలిసి వెళ్లి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు పట్టణంలోని పలు సమస్యలను రితేష్ రెడ్డి కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని, అలాగే పట్టణాభివృద్ధికి కృషి చేయాలని కమిషనర్ కు సూచించారు. అనంతరం ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సమాజంలో అసమానతల్ని తొలగిస్తూ..



రాజకీయాలంటేనే ప్రజలతో మమేకమవడం. క్షేత్ర స్థాయిలోకివెళ్లినప్పుడే ప్రజలు కష్టాలు, అవసరాలు తెలుస్తాయి. ఓ దేశాధినేతగా అప్పుడే వాటికి పరిష్కారం చూపగలం.. థాయ్‌ల్యాండ్ కొత్త ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా అనుసరించే సిద్ధాంతమిదే! 37 ఏళ్లకే ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన ఆమె.. ఆ దేశ చరిత్రలోనే అతి పిన్న ప్రధానిగా, రెండో మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించింది. రెండేళ్ల క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆమె.. గతేడాది థాయ్‌ల్యాండ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిండు గర్భంతోనే ఎన్నికల ప్రచారకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పుడు ప్రధానిగా దేశంలో సానుకూల మార్పులు తీసుకురావడమే తన లక్ష్యమంటోన్న ఈ బ్యూటిఫుల్ పిఎం గురించి తెలుసుకుందాం..

**ఎన్నిమిదేళ్లకే డిసైడయ్యా!....** షినవత్రా బ్యాంకాక్‌లో పుట్టిపెరిగింది. పొలిటికల్ సైన్స్ సోషియాలజీ, ఆంత్రోపాలజీ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె. ఇంగ్లండ్‌లోని 'సర్రే యూనివర్సిటీ' ఉంచి ఇంటర్నేషనల్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఎమ్మెస్సీ డిగ్రీ చదివింది. ఆమెది రాజకీయ నేపథ్యం ఉన్న



కుటుంబం. ఆమె తండ్రి తక్సిన్ షినవత్రా 2007లో 'ఫ్యూ థాయ్ పార్టీ'ని స్థాపించారు. అప్పుడు షినవత్రా వయసు ఎనిమిదేళ్లు. రాజకీయా ల్లోకి అడుగుపెట్టిన తన తండ్రిని చూసి ప్రేరణ పొందిందామె. నా ఎనిమిదేళ్ల వయసులో మా నాన్న రాజకీయాల్లోకొచ్చారు. ఆయన్ని చూశాక నేనూ ఇదే రంగంలోకి రావాలనుకున్నా. అలా ఆ క్షణం నుంచే నాకు రాజకీయాలతో విడదీయలేని అనుబంధం ఏర్పడింది. అంటూ ఓ సందర్భంలో పంచుకుంది షనవత్రా. తక్సిన్ 2001-2006 వరకు థాయ్‌ల్యాండ్ ప్రధానిగా పనిచేశారు. అంతేకాదు.. షనవత్రా మేనత్త యింగ్లక్ షినవత్రా కూడా రాజకీయ నాయకురాలే! 2011-2014 వరకు ప్రధానిగా కొనసాగిన ఆమె. ఆ దేశ తొలి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారు. ఇలా బలమైనకుటుంబ రాజకీయ నేపథ్యమే షినవత్రాను పిన్న వయసులోనే పాలిటిక్స్‌లో చేరేలా ప్రోత్సహించింది.

**నిండు గర్భంతోనే....** చదువు పూర్తైనప్పట్నుంచి థాయ్‌ల్యాండ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తోన్న షినవత్రా.. ఎన్నికల సమయంలో తన తండ్రి పార్టీకి పూర్తి మద్దతు తెలిపేది. తన తండ్రి తరఫున ప్రచార కార్యక్రమాలూ నిర్వహించిందామె. అంతేకాదు. గతేడాది సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు షినవత్రా నిండు గర్భిణి. అయినా.. ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంది. ఇక ఎన్నికలకు రెండు వారాల సమయం ఉండగానే కొడుక్కి జన్మనిచ్చిన ఆమె. చంటి బిడ్డను ఇంట్లో వదిలి జాలింతగానే ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకుంది. అలా అప్పుడు ఆమె పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. 2022లో 'ఫ్యూ థాయ్ పార్టీ' అధ్యక్షురాలిగా నియమితురాలైన షినవత్రా. తాజాగా ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం 37 ఏళ్లున్న ఆమె. ఆ దేశ అతి పిన్న ప్రధానిగా, రెండో మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారు. ఇటీవలే ఆ దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తెర దించుతూ అక్కడి పార్లమెంట్‌లోని దిగువ సభ షినవత్రాకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ప్రముఖ వ్యాపారవేత్త అయిన పిటాకా సుక్సావత్‌ను వివాహమాడిన సినవత్రా ప్రస్తుతం ఇద్దరు పిల్లల తల్లి.

**17 ఏళ్లకే పార్ట్‌టైమ్ జాబ్..** రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నప్పటికీ మంత్రిగా పనిచేయకుండా నేరుగా ప్రధాని పదవికి ఎంపికవడమనేది అరుదు. తాజాగా ప్రధాని పగ్గాలందుకొని అలాంటి అరుదైన ఘనతే సాధించారు. షినవత్రా. రెండేళ్ల తన రాజకీయ ప్రయాణంలో ఆమె ఎప్పుడూ ఎమ్మెల్యేగా, ఎంపిగా పనిచేయలేదు. అయినా నేరుగా ప్రధాని పదవిని అధిరోహించారంటే ప్రజల్లో ఆమెకున్న మద్దతు, ఆమె చూపిన సేవా గుణమే కారణమని చెప్పవచ్చు. ఉన్నత విద్యావంతురాలైన ఆమె. దేశంలో ఉన్న అవినీతిని అతమొందించాలని, ఆర్థిక అవకాశాల్ని మెరుగుపరచాలని, సమాజంలోని అసమానతల్ని తొలగించాలని కంకణం కట్టుకున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లోనూ ఇవే అంశాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లారామె. అంతేకా.. క్షేత్రస్థాయిలోకి వెళ్లినప్పుడే ప్రజల కష్టాలు, సమస్యలు, అవసరాలు తెలుస్తాయని చెప్పే షినవత్రా. తన 17 ఏళ్ల వయసులో ఓ ఫుడ్ రెస్టరెంట్లో పార్ట్-టైమ్ ఉద్యోగం కూడా చేశారు. దీనికి తోడు అక్కడి నిరుద్యోగ యువత పడే కష్టాల గురించి పదే పదే ఆమె తండ్రి కథలుగా చెప్పేవారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యనూ అంతమొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా రామె. ఇలా ఇవన్నీ ఆమెను నేడు ప్రధాని పీఠంపై కూర్చోబెట్టాయి.

## కలిసికట్టుగా బీసీ అభివృద్ధిని సాధిద్దాం



ఎర్రగుంట్ల జనవరి 1 ప్రభాతవార్త

ప్రభుత్వాలు మారుతున్న బీసీలు అట్టడుగు స్థాయిలో మగ్గుతున్నారు అందుకే బీసీలందరూ ఐక్యతగా ఉంటేనే బిసి ఐక్యత అభివృద్ధి సాధ్యమవుతుందని ఎర్రగుంట్ల బీసీ సంఘం సమితి సభ్యులు తెలియజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఎర్రగుంట్ల పట్టణంలోని బీసీ సంఘం మండల సమితి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘం నేతలు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రకారం చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ శాతం కల్పిస్తూ అప్పుడు రాజ్యాంగ నేతలు రాజ్యాంగం సూచించారు, అయితే కాలక్రమమైన ప్రభుత్వాలు మారేకొద్దీ బీసీలకు రావాల్సి న చట్టాలు సంక్షేమ పథకాలు రాకుండా అగ్రవర్ణాల వారు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు అభిప్రాయ వ్యక్తం చేశారు. బీసీల సంఘానికి ప్రధాన ఆరాధ్య దైవమైన జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు కూడా ఎర్రగుంట్లలో కృషి చేయడానికి బీసీలు ముందడుగు వేయాలన్నారు. రాబోయే ఉగాది పండుగ సందర్భంగా బీసీల అందరం మరోసారి సమ్మేళనమై బిసి సంఘాల అభివృద్ధికి నూతన కార్యచరణ చేయాల్సి ఉందని పలువు రు అభిప్రాయం చేశారు.

## పారిశుద్ధ కార్మికులకు చంద్రన్న కానుక



ప్రొద్దుటూర్ అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ స్థానిక 33 వ వార్డు పారిశుద్ధ పనులు చేసే మున్సిపల్ కార్మికులకు నూతన సంవత్సర సందర్భంగా బుధవారం 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివ జ్యోతి, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ సరుకులు పంపిణీ చేశారు. అందులో భాగంగా ఈ సంవత్సరం ఆ వార్డులోని చిన్నపిల్లల చేతుల మీదుగా పారిశుద్ధ కార్మికులకు సరుకులను అందించి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మనమందరం ఆయురారోగ్యాలతో ఉండాలంటే పారిశుద్ధ కార్మికుల సేవలు చాలా అవసరం అని సమాజానికి ఎలాంటి విపత్తులు వచ్చిన పారిశుద్ధ కార్మికుల వెనక్కి వెళ్లలేదని వారి సేవలో ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి అందించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు శివార్లలోని రాజీవ్ పార్కులో బుధవారం వెల్ఫేర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేఎం అబ్దు సుభాన్, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్చార్జి ఎండి అయూబ్ ఖాన్ పొద్దుటూరు మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో దేశంలో, రాష్ట్రంలో పౌరుల స్వేచ్ఛ మరియు హక్కులను ప్రభుత్వం కాల రాయకుండా ఉండాలని, పసి పిల్లలపై, మహిళలపై లైంగిక వేధింపులు లేకుండా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు పరచాలని, సంక్షేమ పథకాలు పేదవారికి అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో శాంతి, మత సామరస్యాన్ని దెబ్బతీసే శక్తులకు వ్యతిరేకంగా గళమెత్తుతూ, పీడితులకు అండగా ఉండి న్యాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా సభ్యులు సయ్యద్, సత్తార్, మహబూబ్ బాషా, చంద్ర పాల్గొన్నారు.

## పింఛాలో నూతన సంవత్సర వేడుకలు

సుండుపల్లి, జనవరి,01 ప్రభాతవార్త:



మండలంలో నూతన సంవత్సర వేడుకలు ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యంగా పించా నందు ఉన్న బెరాక ప్రార్థన మందిరం నందు పాస్టర్ నిరంజన్, సంఘసభ్యులు యేసుక్రీస్తు నామకరణం నూతన సంవత్సర కేకు కట్ చేసారు. ఈ సందర్భంగా పాస్టర్ నిరంజన్ మాట్లాడుతు యేసుక్రీస్తు మానవాళిని రక్షించడానికి ఈ లోకానికి వచ్చాడు అందుకే పుట్టినరోజు డిసెంబర్ 25 న జరుపుకొన్నాం, 8 వ రోజు అనగ ఈ రోజు యేసుక్రీస్తుకు పేరు పెట్టి ప్రార్థించడం జరిగిందన్నారు. అలాగే బెరాక ప్రార్థన మందిరం యొక్క క్యాలండర్ ఆవిష్కరణ జరిగింది అన్నారు. ఈ కాయక్రమంలో స్థానిక పాస్టర్ నిరంజన్ సంఘసభ్యులు రెడ్డెప్ప, సినివాసులు ఇంకా గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## 3న జిల్లాకు ఎస్సీ వర్గీకరణ కమిషన్

మైదుకూరు,జనవరి 01, ప్రభాతవార్త:

షెడ్యూల్డ్ కులాలలో ఉపవర్గీకరణపై విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ 3వ తేదీన జిల్లాకు వస్తుందని మైదుకూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కె.డేవిడ్,ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం అభిప్రాయ సేకరణకు ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ను నియమించిన విషయం తెలిసిందే. ఈ మేరకు కమిషన్ ఉదయం 3వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ లోని సభా భవన్ లో వివిధ ఉపకులాల సభ్యులు, సంఘాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. తర్వాత వాటిని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తారని వివరించారు. కమిషన్‌కు వినతులు అందించేవారు వైయస్సార్ కడప జిల్లాకు సంబంధించిన వారై ఉండాలని తెలిపారు. తమ వినతి పత్రాలకు సంబంధించిన తగిన ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు.

## అంబరాన్ని అంటిని ఆంగ్ల సంవత్సరాది వేడుకలు



వాల్మీకిపురం, జనవరి 01 ప్రభాతవార్త ః

ప్రజలు పెద్దఎత్తున న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ షిర్డిసాయి నాథుడి ఆలయం నూతన సంవత్సరం వేడుకలకు విశేషంగా ముస్తాబైంది. సాయినాథుడి ఆలయంతో పాటు పట్టణంలోని శ్రీ పట్టాభిరామాలయం, శ్రీ లక్ష్మీకామేశ్వరస్వామి ఆలయాల్లో ఆంగ్ల సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్ఆర్పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేస పంచిపెట్టారు.

# సిపిఎస్ రద్దు చేసి అందరికీ ఓపిఎస్ అమలు జరగాలి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని మూడున్నర లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు జరిగి తీరుతుందని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఆకాంక్షించారు. పట్టణం నందలి శ్రీరాములుపేటలోని ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యి గతంలో విశేష కృషి చేసి సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించామని అదే ఒరవడిలో సర్వీస్ పెన్షన్ కూడా సాధించి తీరుతాం అని తెలిపారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన వైద్యరత్న డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు, దాన్ని ప్రభుత్వాలు అందజేయడం బాధ్యత అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్ వెంకట జనార్దన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎర్రగుడి రిజ్వానలి మా



ట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు బకాయి పడిన డీఏ అరియర్స్ ను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు యంబడి ఓబులేసు, పుల్లయ్య, పరమేశ్వర్, చాంద్బాషా, రౌషన్ జమీర్, వారాది మధు, గండికోట బాబా, పోలు నాగేంద్రారెడ్డి, బాల జోజప్ప, అబ్బాస్, కురకూటి సుధాకర్, రామిరెడ్డి, చంద్రశేఖర్, ఓబులేసు, చింతం రెడ్డి మాధవ రెడ్డి పాల్గొన్నారు.

## స్వాభిమాన పోరాటాలకు స్ఫూర్తి

పీలేరు జనవరి 01 ప్రభాతవార్త ః

స్వాభిమాన పోరాటాలకు భీమా కోరేగావ్ శౌర్య దివస్ స్ఫూర్తి అని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, అన్నమయ్య జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటి సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాని వెంకట్రామయ్య తెలిపారు. బుధవారం భారతీయ అంబేద్కర్ సేన జిల్లా నాయకులు ముల్లంగి క్రిష్ణయ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి 207వ భీమా కోరేగావ్ శౌర్య దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన బిడ్డలకు, అంబేద్కర్ వాదులకు శౌర్య దివాస్ శుభాకాంక్షలు తెలిపారు. 500 మంది మహార్ యోధులు, 28 వేల మంది పేస్వా సైన్యం మధ్య జరిగిన యుద్ధంలో విజయం సాధించిన రోజు జనవరి 1 అని గుర్తు చేశారు. అంతే కాకుండా ఈ యుద్ధాన్ని ఊచ కోతగా మార్చి వేల సంవత్సరాల బానిసత్వ సంకెళ్ళను తెంచుకున్న రోజని, ధనం, జనం, బలంతో



సంబంధం లేకుండా ఆత్మగౌరవం కోసం ఆత్మస్థైర్యంతో విజయం వైపు తొలి అడుగులు వేసి ప్రపంచ వీర గాధల చరిత్ర పుస్తకంలో ముఖ చిత్రంగా మన జాతిని సగర్వంగా నిలబెట్టిన భీమా కోరేగావ్ విజయోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్, మాలమహానాడు మండల సహాయ కార్యదర్శి తుమ్మల రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు గుండ్లూరు రెడ్డెప్ప, పల్లం యల్లప్ప, ఎ. రెడ్డెప్ప, జాతీయ అంబేద్కర్ సేవా సంఘం నాయకులు మచ్చ రెడ్డెయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు బొప్ప సముద్రం దామోదర్, సువర్ణ మల్లయ్య, కరమల అప్పల్ల ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి జిల్లా పర్యటన 2న

జమ్మలమడుగు, జనవరి 1, ప్రభాతవార్త:

కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ కడప జిల్లా పర్యటనలో భాగంగా గురువారం జమ్మలమడుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కడప పార్లమెంటు ఎన్డీఏ కూటమి ఇన్ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొంటున్నారు. మండల అధ్యక్షులు, మండల ఇన్ఛార్జులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామానికి మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకోవాలని ఎన్డీఏ కూటమి కార్యాలయం నాయకులు తెలిపారు.

## సుగవాసికి శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నేతలు



సిద్దవటం, జనవరి 1, ప్రభాతవార్త:

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండల తెదేపా నేతలు నియోజకవర్గ ఇన్ఛార్జి సుగవాసి బాల సుబ్రమణ్యంను రాయచోటి పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కొత్త సంవత్సరం జనవరిలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసేందుకు రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని సిద్దవటం మండలానికి సముచిత న్యాయం జరుగుతుందని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రతి ఒక్కరికి అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యదర్శి నాగ మునిరెడ్డి, తెదేపా నాయకులు కాదే చెంచయ్య నాయుడు, అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాజశేఖర్, జ్యోతి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ బత్యాలకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



సిద్దవటం, జనవరి 1, ప్రభాతవార్త:

సిద్దవటం మండల తెదేపా అధ్యక్షులు శనివారపు మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర తెదేపా ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడును రాజంపేట తన కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని జ్యోతి, ఖాదర్ బంగ్లా వంతెన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ కోసం అంకిత భావంతో పని చేసిన వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్ఛార్జి దశరథ నాయుడు, మాజీ మార్కెట్ ఛైర్మన్ సయ్యద్ జవహర్ బాషా, మాజీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గాలివీడు, జనవరి 1(ప్రభాతవార్త):



మండల కేంద్రానికి సమీపంలోని కుషావతి నది బ్రిడ్జిని ఢీకొన్న కారు ప్రమాదంలో ఒకరికి చేయి విరగ్గా ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. స్థానికుల కథనం మేరకు వివరాలలోకి వెళ్లితే.. తిరుపతి శ్రీక్ష బాలాజీ జిల్లా నగరికి చెందిన కేశవులు, సాయి, సాగర్ అనే ముగ్గురు పుట్టపర్తిలోని సాయిబాబాను దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం అయ్యారు. బుధవారం ఉదయం కారు అదుపు తప్పి కుషావతి నదికి ఉన్న బ్రిడ్జిని ఢీకొన్నది. అయితే కారు బ్రిడ్జిని ఢీకొన్న వెంటనే అందులోని బెలూన్లు తెరుచుకోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఇందులో కారు బ్రిడ్జి కిందపడి ఉంటే ప్రమాదం తీవ్రంగా ఉండేదని వారు తెలిపారు. ఈ ప్రమాదంలో కేశవులుకు చెయ్యి విరగ్గా మిగతా ఇద్దరికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

దువ్వూరు, జనవరి 01, ప్రభాతవార్త:



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే నూతన సంవత్సర వేడుకల సంధర్భంగా క్రైస్తవ సోదరులు చర్చీలలో ప్రార్ధనలు చేశారు. అలాగే దువ్వూరు మండలానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రొద్దుటూరులో నివాసం ఉన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గుడిపాడులోని మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి ఇంటి వద్ద కూడ కోలాహలం కనిపించింది. ప్రజలందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



కడప కార్పొరేషన్ జనవరి 1 ప్రభాతవార్త:

ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని కడప మాజీ డిప్యూటీ మేయర్ బి.ఆరిఫుల్లా పేర్కొన్నారు. నూతన సంవత్సర సందర్భంగా బుధవారం కడపలో అరిఫుల్లా నివాసంలో 28వ డివిజన్ కు చెందిన నాయకులు టిడిపి కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్య మధ్యలో కేక్ కట్ చేశారు అనంతరం అరిఫుల్లాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆరిఫుల్లా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో మెలగాలని ఆకాంక్షించారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు స్నేహంగా ఉండాలన్నారు. కడప ప్రజలకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ టిడిపి యువ నాయకుడు బి అబ్దుల్లా, అల్లా బకాష్, షామీర్ పాల్గొన్నారు.

## ఆలయాల్లో నూతన సంత్సర సందడి

గుర్రంకొండ, జనవరి 1, ప్రభాతవార్త

మండలంలోని ప్రముఖ ఆలయాల్లో నూతన సంవత్సర సందడి నెలకొంది. బుధవారం ఉదయం నుండేనే ప్రముఖ ఆలయాలైన తరిగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామిఆలయం, చెర్లోపల్లెలో వెలసిన శ్రీరెడ్డెమ్మతల్లి ఆలయం, బురుజుపల్లిలోని ఉమామహేశ్వరస్వామి ఆలయం, గుర్రంకొండలోని పోలేరమ్మగుడి, బజారువీధిలోని కన్యకాపరమేశ్వరస్వామి ఆలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. హిందువులు, మైనారిటీ సోదరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొనగా, ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## ఎమ్మెల్యేని కలిసిన మండల టిడిపి నాయకులు

గుర్రంకొండ, జనవరి 1, ప్రభాతవార్త



గుర్రంకొండ మండలంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని కలిసి బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గుర్రంకొండ నుండీ భారీ కేక్‌ను తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు నాయిని జగదీష్‌కుమార్ తీసుకుపోయి ఎమ్మెల్యే ఇంటి వద్ద తమ అభిమాన నాయకులైన ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డితో కేక్‌ను కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకొని, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేయించిన వారిలో మాజీ మండల ఉపాధ్యక్షులు ఎమ్ఎల్ఎన్ మూర్తిరావు, క్లస్టర్ ఇన్ఛార్జ్ యస్. మురళీకృష్ణ, యూనిట్ ఇన్ఛార్జ్ అనిల్‌కుమార్‌యాదవ్,నాయకులు చెర్లోపల్లె ఎమ్‌పిటిసి, రాష్ట్ర తెలుగురైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి వై.ఆర్‌వి. ప్రసాద్‌నాయుడు, పీలేరు నియోజకవర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శిబి. చలమారెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్‌లు యన్. రెడ్డెప్పరెడ్డి, యస్. వెంకటరమన, సుంకర శేకర, రంజిత్, యన్. బయారెడ్డి, శెట్టివారిపల్లి వెంకటరమన, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన యూత్ మైనారిటీ నాయకులు



గుర్రంకొండ, జనవరి 1, ప్రభాతవార్త

ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి గుర్రంకొండ యూత్ మైనారిటీ నాయకులు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గుర్రంకొండ నుండీ అధిక సంఖ్యలో భారీ కేక్‌తో వెళ్ళి నల్లారి యువసేన అధ్యక్షులు అయిన భాబ్జాన్ అధ్వర్యంలో ఎమ్మెల్యేని కలవడం జరిగింది. ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకొన్నారు. కేక్ తినిపించిన అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ జమీర్‌ఖాన్, మాజీ జన్మభూమి కమిటి సభ్యులు ఫర్వేజ్‌అహ్మద్, యూత్ నాయకులు మహమ్మద్‌అలి, అహ్మద్, అక్రమ్, అక్మల్, ఇర్షాద్ తదితర యూత్ నాయకలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు

పీలేరు, జనవరి 01 ప్రభాతవార్త ః



నూతన సంవత్సర సందర్భంగా బుధవారం పీలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి సర్పంచ్ హ్యాపీ భాష వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలసి యర్రాతివారిపల్లి అయ్యప్ప స్వామీ దేవస్థానం నందు మాజీ మంత్రి వర్యులు పుంగనూరు నియోజకవర్గం శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని కలిసి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం



లక్కిరెడ్డిపల్లి : జనవరి 01 ప్రభాతవార్త

మండల టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు మండల యువ నాయకుడు యనమల మధునమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలుతోపాటు మండిపల్లి అభిమానులు, ప్రజలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మధునమోహన్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు,ఆశయాలు, లక్ష్యాలు ఏర్పరచుకొని మండలాన్ని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఆయన సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి సహకారంతో అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, తెలుగుదేశం పార్టీనాయకులు శంకారపు జయరాం, దేవానందరెడ్డి, యాగంటి సుధీర్, కావలి ఆంజనేయులు, హేమంత్, రవిశంకర్, డీలర్ అన్వర్, సయ్యద్‌మక్సుద్, ముక్తార్‌అహ్మద్, మల్లి, రామాంజనేయులు, వట్టికాల వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలందరూ బాగుండాలి



లక్కిరెడ్డిపల్లె : జనవరి 01 ప్రభాతవార్త

నూతన ఏడాదిలో ప్రజలందరూ బాగుండాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా రామాపురం మండలంలోని యర్రంరెడ్డిగారిపల్లెలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డిని కలిసి కేక్ కట్ చేసి స్థానిక ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డికి వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ నివాసంలో ఎంపీడీవో రెడ్డయ్యతో పాటు అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

మైదుకూరు,జనవరి 01, ప్రభాతవార్త:



మున్సిపాలిటీ 8వ వార్డు వైఎస్ఆర్ సీపీ మూలె భరత్ రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కడప రోడ్డు కెసినగర్ యూత్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, నవీన్, దస్తగిరి,నాగేంద్ర,ప్రసాద్, శివారెడ్డి, శ్రీనివాసులు, రాజు, బ్రహ్మయ్య, బాలకృష్ణ,కెసి నగర్ యూత్ పాల్గొన్నారు.

## సుగవాసిని కలిసిన సుండుపల్లి ఎంపీపీ

సుండుపల్లి, జనవరి 01,ప్రభాతవార్త:



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల ఎంపీపీ మూడే రాజమ్మ బుధవారం రాజంపేట ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యంను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో రాయచోటి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూడే రాము నాయక్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ గిరిజన విభాగం ఉపాధ్యక్షులు మూడే ఆనంద నాయక్, మరియు యువ నాయకులు ప్రవీణ్ నాయక్ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు మూడే జయరాం నాయక్, పెద్దినేనికాల్వ మాజీ సర్పంచ్ సుబ్బరామరాజు, డీలర్ సుబ్బారాయుడు, చిట్టిబాబులు పాల్గొన్నారు.

## నగిరిపల్లికి చేరుకున్న నల్లారి అభిమానులు



పీలేరు జనవరి 01 ప్రభాతవార్త ః

నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ఇంటి వద్ద పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానుల సందడి ఊపందుకుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుండి కలికిరి నగిరిపల్లికి చేరుకున్నారు. నియోజకవర్గంలోని పీలేరు కలికిరి వాల్మీకిపురం గుర్రంకొండ కె.వి పల్లి కలకడ మండలాల నుంచి అధిక సంఖ్యలో అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు నల్లారి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు చేపట్టాలని, వారి కుటుంబ సభ్యులపై తమకున్న అనుబంధాన్ని అభిమానాన్ని చాటుకొని శుభాకాంక్షలు తెలిపారు. పీలేరు నియోజక వర్గమే కాకుండా మదనపల్లి, తంబళ్ళపల్లి, పుంగనూరు, రాయచోటి, రాజంపేట ప్రధాన నగరాల నలుమూలల నుండి కూటమి శ్రేణులు అభిమానులు అనుబంధ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మహిళలు అందరూ ఎమ్మెల్యే స్వగ్రామం నగిరిపల్లికి చేరుకుని నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థినికి గాయాలు

మదనపల్లి క్రైమ్ జనవరి 1 ప్రభాతవార్త.

ఆటో ఢీకొని విద్యార్థి తీవ్రంగా గాయపడినట్లు మొలకలచెరువు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. దుగసానిపల్లె నాగరాజ కుమార్తె పి.నవ్య(17) ఇంటర్ చదువుతోంది. నూతన సంవత్సరం రోజు దైవ దర్శనం చేసుకోవడానికి సోంపాళ్యంలో చెన్నకేశవస్వామిని ఆలయం వద్ద బైకులో వెళుతుండగా, మార్గమధ్యంలోని రెడ్డివారిపల్లి వద్ద ఆటో ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నవ్య తీవ్రంగా గాయపడింది. బాధితురాలిని పిటిఎం 108పక్రుద్దీన్, నరసింహులు మదనపల్లికి తరలించి చికిత్సలు చేస్తున్నారు.

## వెల్ విషర్స్ ఆధ్వర్యంలో రక్తదానం

మదనపల్లి క్రైమ్, జనవరి 1 ప్రభాతవార్త.

నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని వెల్ విషెస్ ఆధ్వర్యంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో రక్తదానం నిర్వహించారు. ప్రతి ఏడాది నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్ విషర్స్ రక్తదానం చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా ఎస్సై రమాదేవి, హైకోర్టు అడ్వకేట్ చంద్రశేఖర్, వెల్ విషర్స్ గిరీష్ లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో రక్తం కోల్పోయి ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి, ప్రసవ సమయంలో అధిక రక్తస్రావమై అత్యవసరంగా రక్తం కావాల్సిన వారికి దాతలు ఇచ్చే రక్తం ప్రాణాలు నిలబెడుతుందన్నారు. 52 మందికి రక్తదానం చేశారు.



## కొత్త సంవత్సరంలో మెరుగ్గా ప్రజాపాలన

### జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు




రాజంపేట అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త

కొత్త సంవత్సరంలోప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యంగా పెట్టుకుని దిశా నిర్దేశం చేసారని టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా బుధవారం క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు కార్యకర్తలు, అభిమానుల మధ్య అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ వ్యాప్తంగా రాజంపేట, రైల్వేకోడూరు, ఇతర నియోజకవర్గాలనుంచి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి చమర్తి జగన్ మోహన్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు భార్య కేక్‌ను పార్టీ నాయకుల, కార్యకర్తలు మధ్య కట్ చేసారు. అనంతరం జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో పాత విషయాలను మరచిపోయి సరికొత్త పాలనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అందుకే ఏడాది మొదలు కాకముందే పింఛన్లు పంపిణీ చేసి నూతన ఏడాదిలో లబ్ధిదారులు ఎటువంటి పాలన అందుకోబోతున్నారో రాష్ట్ర ప్రభుత్వం నిరూపించిందని అన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు కష్టపడి 2029కి బాటలు వేయాలని, ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖ సంతోషాలు నెలకొని, రాష్ట్రంలోని కార్మికులు, రైతులు,విద్యావంతులు, విద్యార్థులు వ్యాపారస్తులు ఇలా ప్రతి ఒక్కరికి సంతోషాన్ని ఇవ్వాలనేదే సీఎం ముందున్న లక్షమన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు వ్యాప్తంగా టిడిపి ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇన్చార్జ్, యూనిట్ ఇన్చార్జ్ లు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా కోటలో శ్రీసత్తెమ్మతల్లి వేడుకలు



పీలేరు జనవరి 01 ప్రభాతవార్త ః

వాల్మీకిపురం మండలం లోని గండబోయినపల్లి గ్రామపంచాయతీలో స్వయంభుగా వెలిసిన శ్రీ కోటలో సత్తెమ్మ తల్లి ఆలయములో నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా బుధవారం వేకువ జాము నుండి అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు అలంకరణ భక్తులకు దర్శన భాగ్యం తీర్థ ప్రసాద వితరణ కావించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, చక్రపాణి, ఓబుల్ రెడ్డి, రమేష్, సర్పంచ్ గుర్రప్ప, చంద్రశేఖర్, హరి ఇట్లవారిపల్లి సత్యనారాయణరెడ్డి కుటుంబ సభ్యులు. ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి గ్రామ పురవీధులలో ఊరేగించారు కాకడ హారతి కోటలో ప్రత్యేక దీపాలంకరణ చూపర్లను ఇట్టే ఆకట్టుకున్నాయి ఆలయన్నంత ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుండి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రీ సత్యమ్మ తల్లిని దర్శించుకున్న ప్రముఖులలో రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యక్షులు న్యాయవాది రాంప్రసాద్‌రెడ్డి గౌరవ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి కసిరెడ్డి ప్రతాప్రెడ్డి పులి వెంకట నారాయణరెడ్డి, రాజువారి పల్లి రాజారెడ్డి గంగిరెడ్డి, తాతిరెడ్డి, టిడిపి నాయకులు నిజాముద్దీన్, వాల్మీకిపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మనోహర్ రాజు సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు చక్రపాణి మధుసూదన్ కార్యాలయ సిబ్బంది. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రిరాం ప్రసాద్‌రెడ్డికి శుభాకాంక్షలు



ఒంటిమిట్టజనవరి1ప్రబాతవార్త:

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాప్రసాద్‌రెడ్డికి మండల టిడిపి సీనియర్‌నాయకుడు రాష్ట్ర మాజీ డైరక్టర్ కోమరా వెంకటనరసయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. బుధవారం రాయచోటిలోని మంత్రి క్యాంపు కార్యలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతోపాటు మండల టిడిపి సీనియర్‌నాయకులు పామూరు సుబ్రమణ్యం, రేవిళ్ళ బాలము నెయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, కట్టా సుబ్బరాయుడు, పలుకూరి బాస్కర్, రేవి ళ్ళ మునిశంకర్, మఠంరాజు

## పేదలకు చీరల పంపిణీ



చిట్వేలి,జనవరి 1, ప్రభాతవార్త:

నూతన సంవత్సరం సందర్భంగా మండల భాజపా మహిళా మోర్చ అధ్యక్షురాలు రాయన ఆదిలక్ష్మమ్మ బుధవారం పేదలకు చీరలను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పేదవారికి తోడుగా నిలవడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో కుమారుడు హరి, కోడలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ దత్తగిరి నారాయణ ఆశ్రమంలో గీతా పారాయణం

చిట్వేలి,జనవరి 1, ప్రభాతవార్త:

స్థానిక మండల పరిధిలోని తిమ్మాయపాలెం క్రాస్ రోడ్ వద్ద ఉన్న శ్రీ శ్రీ దత్తగిరి నారాయణ తపోవన ఆశ్రమం వద్ద నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం గీతా పారాయణ కార్యక్రమాన్ని చేపట్టారు.మండల వ్యాప్తంగా భక్తులు తరలి రావడం విశేషం. అన్ని సమస్యలకు పరిష్కారం భగవద్గీత నుంచి లభిస్తుందని ప్రవచకులు బోధించారు. వ్యక్తి పుట్టుక,పరివర్తన, కష్ట సుఖాలను ఓర్చుకుని ఎదిగే తీరును భగవద్గీత అందిస్తుందని అన్నారు. మధ్యాహ్నం అన్నదాన వితరణ చేపట్టారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన వీరబ్రహ్మేంద్రస్వామి మఠం

బ్రహ్మంగారి మఠం:, జనవరి 1ప్రభాత వార్త

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం జనవరి మొదటి రోజు భక్తులతో కితకిటలాడింది ప్రాతః కాలం నుండి సుప్రభాత సేవలు అభిషేకాలతో ప్రారంభమైన స్వామి వారి దర్శనం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం శోభనీయంగా రూపుదిద్దుకుంది తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వర ఆచారి వివిధ ప్రాంతాల నుండి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం నుండి స్వామివారి అన్నదాన కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఏర్పాటు చేశారు స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి వారి భజన మండలితో ఆలయ ప్రాంగణంలో స్వామివారి హరి భజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.





## ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించేలా చూడాలి

పులివెందుల, జనవరి 1, ప్రభాతవార్త :

ఉపాధ్యాయులకు చెల్లించవలసిన డి.ఎ, సరెండర్ లీవ్, పిఎఫ్, ఏపీజిఎల్ఐ తదితర ఆర్థిక బకాయిలు చెల్లించేలా చూడాలని ఎస్.టి.యు సంఘ పక్షాన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. డి.ఎ అరియర్ బిల్లులు చేసుకునే అవకాశం సి ఎఫ్ ఎం ఎస్ లాగిన్ లో కల్పించడం లేదని, వెంటనే డి ఏ అరియర్ బిల్లులు క్లైమ్ చేసుకునే అవకాశం కల్పించేలా చూడాలని ఆయనను కోరారు. అలాగే ఫిబ్రవరి నెలలో గ్రూప్2 పరీక్ష, మార్చి 26,27న డిప్యూటీ ఈవో పరీక్ష నిర్వహిస్తున్నందున అభ్యర్థులు ప్రిపేర్ కావడానికి తగినంత సమయం దొరకనందున డిప్యూటీ ఈవో పరీక్షను మే నెలలో నిర్వహించాలని, డిప్యూటీ ఈవో ప్రిలిమినరీ పరీక్ష ఆన్లైన్ ద్వారా నిర్వహించేటప్పుడు మధ్యలో షట్ డౌన్ కావడం వల్ల అభ్యర్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తక్కువ మంది అభ్యర్థులు ఉన్నందున పరీక్షను ఆఫ్లైన్లో నిర్వహించేలా చూడాలని ఎస్ టి యు నాయకులు ప్రాతినిధ్యం చేశారన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల భారం ఎక్కువగా ఉన్నందున తగ్గించుటకు చొరవ చూడాలని కోరారు. అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్ పదోన్నతులు కల్పించుటకు వీలుగా జీవో 223 ను రద్దు చేయించి జేఎల్ పదోన్నతులు కల్పించాలని కోరడం జరిగింది. 1998,2008 డీఎస్సీ ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరడం జరిగింది. అనంతరం ఎస్.టి.యు డైరీ, క్యాలెండర్లను ఎమ్మెల్సీ ఆవిష్కరించడం జరిగింది. ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండి సుధాకర్ రెడ్డి, ఎస్. దాదా పీర్, రాష్ట్ర కౌన్సిలర్స్ ఏవి సుధాకర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, శివారెడ్డి జిల్లా బాధ్యులు కె.వి భాస్కర్ రెడ్డి, ఏ. మునిబాబు,. శంకర్ నాయక్,వనమాల సురేష్ మహేశ్వరరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి నాగరంగేశ్వర రెడ్డి విజయ వర్ధన్ రెడ్డి, కాశిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు




### వెల్లువులా నాయకులకు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే, అధికారులకు పుష్పగుచ్చాలు అందజేత



మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :

నూతన సంవత్సర సందర్భంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాన్‌బాషాను పట్టణంలోని పలువురు నాయకులు కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, తహశీల్దార్ ఖాజాబి, ఎంపిడిఓలు, వివిదశాఖల అధికారులు, మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు కలసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందజేసి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు అనుచరులతో కలసి మాజీ ఎమ్మెల్యే రమేష్, టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్ అనుచరులతో కలసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకుల ఇళ్ళవద్ద నూతన సంవత్సర సంబరాలు జరిగాయి. వైకాపా పార్టీకి చెందిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మాద్‌కు నియోజకవర్గంలోని పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తన అనుచరులతో కలసి సదుంలోని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బ్యాట్‌మెంటన్ కోర్టు ప్రారంభం



మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :

పట్టణంలోని రెడ్డీస్‌కాలనీ ఎక్సటెన్షన్‌లో నూతన సంవత్సరం సందర్భం గా బుధవారం రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు ఇండోర్ బ్యాట్‌మెంటన్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎస్‌యువిఎస్ వారు స్పోర్ట్స్‌కు సంబంధించి క్రీడాకారులకు ఇండోర్ కోర్టును ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తిచూపి శారీరక దృడత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. క్రీడలతో శారీరక దృడత్వమే కాకుండా మానిసక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఇండోర్ కోర్టు ఏర్పాటు చేయడం వల్ల ప్రతి ఒక్కరికి క్రీడాసౌకర్యం కల్పించినట్లు ఉంటుందన్నారు. అనంతరం ఆయన టిడిపి నాయకులకు, నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు దొరస్వామినాయుడు, ప్రభాకర్, నారాయణ, లోకేష్, సుదర్శన్, మహబూబ్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

## వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :



నూతన సంవత్సరం సందర్భంగా పట్టణం, రూరల్ మండలంలోని వైభవంగా వేడుకలు జరిపారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం ఉదయం ప్రజలు ఆలయాలకు విచ్చేసి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. నూతన సంవత్సరం అంతా శుభం కలగాలని ఆలయాల్లో దేవుళ్ళను ప్రార్థించారు. అనపగుట్ట సమీపంలోని శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీ అభయలక్ష్మినరసింహా స్వామి ఆలయంలో భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి, ఛైర్మెన్ దయ్యాల మల్‌రెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదే విధంగా మడికయ్యల శివాలయం, శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, వరాల ఆంజనేయస్వామి, గోవర్ధనగిరి క్రిష్ణాలయంలో భక్తులు అధికసంఖ్యలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. నూతన సంవత్సర సందర్భంగా రోజంతా పట్టణంలో నూతన సందడి నెలకొంది. ఇళ్ళ వద్ద కూడా ప్రజలు నూతన అలంకరణలలో సందడి చేశారు.

## ఈ నెల 3న ఏకసభ్య కమిషన్ రాక

బద్వేల్ అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం రాజీవ్ రంజన్ మిశ్రా నేత్రుత్వంలో ఏకసభ్య కమిషన్ నియమించిన విషయం తెలిసిందే. ఈ ఏకసభ్య కమిషన్ 3వ తేదీ శుక్రవారం కడప లోని కలెక్టరేట్ కు చేరుకోనుందని ఏ ఎస్ డబ్ల్యూఓ రామయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ లోని సభా భవనంలో నిర్వహించే ఈ సమావేశానికి ఎస్సీ ఉప కులాల సభ్యులు మరియు సంఘాల వారు హాజరై తమ అభిప్రాయాలను వినతి పత్రాల రూపంలో అందించవచ్చని, ఈ అవకాశాన్ని ఎస్సీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ సిబ్బంది



రాయచోటి, జనవరి 1ప్రభాత వార్త

నూతన సంవత్సరం పురస్కరించుకొని బుధవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వాసు బాబుతో పాటు కార్యాలయ అధికారులు, సిబ్బంది మంత్రివర్యులకు పూల బొకేలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

## భక్తులతో నిండిన ఆలయాలు

పీలేరు జనవరి 01 ప్రభాతవార్త ః

ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా పీలేరు మండల పరిది లోని దేవాలయాలు భక్తులతో కళకళలాడాయి. బుధవారం పీలేరు మండలం, తలుపుల పంచాయితీలోని శ్రీశ్రీశ్రీ ఉలవల గంగమ్మ ఆలయంలో నూతన సంవత్సరం వేడుల్లో భాగంగా అమ్మవారికి విశేషాలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు వేలాదిగా తరలి వచ్చి అమ్మ వారి పూజా కార్యక్రమం పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. అదేవిధంగా ఆలయానికి వచ్చిన భక్తుల కోసం ధర్మ కర్తలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వెంకటరమణ నాయుడు, హరినాథ్ నాయుడు, మల్లికార్జున నాయుడు, సాగర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, ఆలయ అర్చకులు గణేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు అండగా సీఎం చంద్రబాబు

కడప కార్పొరేషన్ జనవరి 1 ప్రభాతవార్త:

ఉద్యోగస్తులు అందరికీ అండగా ఉంటానని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తారని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మాట ఇచ్చినట్లు ఏపీ యన్జీవో రాష్ట్ర అధ్యక్షులు కేవీ.శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. విద్యా సాగర్, కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును ఏపీ యన్ జి జి వో, జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పెండింగ్ లో ఉన్న డిఏలు, జిపిఎఫ్, ఏపీజిఎల్ఐ, సరెండర్ లీవ్ లు పెండింగ్ బకాయిలు, పిఆర్సి కమిటీ నియామకం, 62 సంవత్సరాల పదవి విరమణ పెంపు ఏపీహెచ్ఏ తొలగింపు, జిపిఎస్, గెజిట్ నిలుపుదల తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ ఎన్జీవో నేతలు జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని అందించారు.





మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న LRపల్లి టీడీపీ నేతలు

## మంత్రిని కలిసేందుకు తరలివచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు



రాయచోటి, జనవరి 1ప్రభాత వార్త

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసేందుకు బుధవారం జిల్లా నలుమూలల నుంచి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అధికారులు కేకులు, పూల మొక్కలు, బొకేలతో మంత్రివర్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలోనే అన్నమయ్య జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి చేరే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. రాబోయే రోజులలో జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పట్టించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

## క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు

### బాస్కెట్ బాల్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి



వాల్మీకిపురం జనవరి 01 ప్రభాతవార్త ః

క్రీడలలో రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు చేకూరుతుందని అన్నమయ్య జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. 2025నూతన సంవత్సరం సందర్భంగా వాల్మీకిపురం పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాత్రి క్రీడాకారులకు బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించి ప్రోత్సహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు బాస్కెట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయి గుర్తింపు సాధించే దిశగా కృషి చెయ్యాలన్నారు. చివరగా క్రీడాకారులను అభినందించి, నూతన సంవత్సర కేకు ను కట్ చేసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సెక్రటరీ రవిచంద్ర, ఎం.ఈ.ఓ. సుబ్రహ్మణ్యం, సీనియర్ క్రీడాకారులు, విశ్వనాథ రెడ్డి,సాయి భార్గవ్, కిరణ్, అంజి, చిన్ను, అఫ్రోజ్, సయ్యద్ భాషా, హుస్సేన్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు దుప్పట్లు దోమతెరల పంపిణీ



ప్రొద్దుటూరు జనవరి 01, ప్రభాతవార్త

పట్టణం తాత్కాలిగా కూరగాయల మార్కెట్ లోని దస్తూబియా దస్తుమియా అండ్ సన్స్ అధినేత ఎస్ ఖాదర్ వలీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా దివ్యాంగులకు దుప్పట్లు దోమతెరలు పంపిణీ చేశారు. ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సేవ్ వాట్ ఫస్టు రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిరావు లు మాట్లాడుతూ పట్టణంలోని దివ్యాంగులను గుర్తించి వారు ఆరోగ్యంగా జీవించాలని చలికాలంలో దోమల కాటుకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు పట్టణంలోని నిరుపేద దివ్యాంగులకు దుప్పట్లు దోమతెరలు టమోటా పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గతంలో దస్తుమియా అండ్ సన్స్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా అధినేత ఖాదర్‌వలీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తుమియా అండ్ సన్స్ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య మహమ్మద్ రఫీ జుబేర్ దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి రషీద్ సురేష్ బాబు సావిత్రి చంద్రకళ యదార్థుడు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన సిఐలు, ఎస్ఐలు



రాయచోటి, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలోని సిఐలు, ఎస్ఐలు బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పూల బొకేలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం మరింత బాగా పనిచేయాలన్నారు.

## ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

కాశినాయన, జనవరి1, ప్రభాతవార్త :

2025 నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఎమ్మెల్సీ గోవిందరెడ్డికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గోవిందరెడ్డి మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతోఉండాలని ఆకాంక్షించారు.